వైఎస్ఆర్ కడప
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 03 ఏప్రిల్ 2026



## వైభవంగా హనుమ జయంతి వేడుకలు

రాజంపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



రాజంపేట పట్టణంలోని ప్రధాన రహదారులు వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. హనుమంతుడి నిలువెత్తు విగ్రహానికి అభిషేకాలు నిర్వహించారు.ఆకు పూజలు చేశారు. హనుమాన్ చాలీసా పఠించారు. స్వామికి వడమాలతో ఆలయ అర్చకులు రవి, హరి స్వాములు నీరాజనాలు పలికారు. భక్తులు పెద్ద ఎత్తున అంజనీపుత్రుని దర్శించుకుని పూజలో పాల్గొన్నారు. అలాగే మండలములోని కూచివారిపల్లెలో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. సీతారాముల కళ్యాణానికి గ్రామస్తులంతా పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో కళ్యాణాన్ని వీక్షించారు. సీతారాముల కల్యాణ వేడుకలను ఆలయ అర్చకులు జేవీఎం గోపాల్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర..

కడప కార్పొరేషన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం కడప హ్యాపీ కిడ్స్ స్కూల్ విద్యార్థులతో స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర భాగముగా ఆల్ ఇండియా ఇనిస్ట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారు తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త ల గురించి వివరించారు. తడి చెత్త నుంచి ఎరువుని ఎలా ఉత్పత్తి ఎలా తయారు చేయాలో చెప్పడం జరిగినది. పొడిచేత నుంచి సంపద ఇలా సృష్టించాలో చెప్పడం జరిగింది హానికరమైన చెత్తని ఏ విధంగా సాంకేతిక పద్ధతిలో రాసిచ్చేలో చెప్పడం జరిగినది. తరువాత విద్యార్థులు తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెట్లను వేరుపరిచి ఎగిరిగేషన్ చేసి బ్లూ కవర్లో గ్రీన్ కవర్లలో కలెక్ట్ చేశారు. హానికరమైన చెత్తని సాంకేతిక అభివృద్ధిలో ప్రాసెస్ చేయాలో వివరించారు.





# వైభవంగా కోదండరాముని రథోత్సవం

### అధిక సంఖ్యలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



ఒంటిమిట్ట ఏప్రిల్. 02 ప్రభాతవార్త

రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలంగా కీర్తి గడించిన ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీతారామ కళ్యాణోత్సవం అనంతరం 7వ రోజు గురువారం ఉదయం టీటీడీ పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా జగదభిరాముని రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యవేక్షకులు శ్రీవారి రథాన్ని వివిధ రకాల పుష్పాలతో తీర్చిదిద్దారు. శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ వరులను అర్చకులు నూతన వస్త్రాలతో, వివిధ రకాల ఆభరణాలతో పుష్పాలతో విశేషంగా అలంకరించి పల్లకిపై కూర్చుండబెట్టి రథంపై ఆసీనులను గావించారు. ముందుగా స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం టీటీడీ పర్యవేక్షకులు గుమ్మడికాయ దిష్టి తీసి రథోత్సవం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలే కాకుండా పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అత్యంత భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగడం జరిగింది. వేసవికాలం కావడం చేత రథాన్ని లాగుతున్న భక్తులకు పుర ప్రజలు చల్లని మంచినీరు,వడపప్పు, పానకము, మజ్జిగ, తీపి పానీయాలు ఇవ్వడం జరిగింది. భక్తజన రంజకంగా ఏకశిలానగరం ఒంటిమిట్ట పుర వీధుల గుండా రథోత్సవం సాగింది. సతీ సోదర సమేతంగా శ్రీ కోదండ రామస్వామి నానాలంకరణ శోభితుడై రథాన్ని అధిష్టించి ఉత్సవంలో పాల్గొన్న భక్తులను ,పుర ప్రజలను కటాక్షించారు. అడుగడుగునా భక్తులు నీరాజనాలు అందించారు. రామ నామ సంకీర్తనల నడుమ భక్తిరస మాధుర్యంగా రథం సాగింది. ఆత్మ రధికుడు, శరీరమే రథం, మేదస్సు సారధి ,మనసు పగ్గం, ఇంద్రియాలు గుర్రాలు, విషయాలే వీదులుగా భావించి ఆత్మానాత్మ గ్రహించేందుకు ఈ రథోత్సవం మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ వేడుకలో టీటీడీ బోర్డు అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వీరబ్రహ్మం, శరత్, ఆలయ డిప్యూటీవో ప్రశాంతి, ఇన్స్పెక్టర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.







### ఆధ్యాత్మిక నగరంగా ఒంటిమిట్ట

# అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు







రాజంపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

దక్షిణ భారతదేశంలోనే ఒంటిమిట్ట పుణ్యక్షేత్రాన్ని ఒక ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. ఒంటిమిట్ట సీతారాముల కల్యాణానికి విచ్చేసిన సీఎం గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, రాజంపేట తెలుగుదేశం ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజులతో స్థానిక టీటీడీ అతిథిగృహంలో ఒంటిమిట్ట పుణ్యక్షేత్రం అభివృద్ధిపై చర్చించారు.స్పెషల్ ఎకనమిక్ జోన్ గా అభివృద్ధి చేయాలనీ సూచించారు. పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడంతో పాటు సంపద కూడా సృష్టించేలా ఉండాలని సూచించారు. ఒంటిమిట్ట అభివృద్ధి విషయంలో రాజంపేట ఇంచార్జ్ జగన్మోహన్ రాజును కలుపుకొని, ఆయన సలహాలు సూచనలు కూడా తీసుకొని ప్రజల ఆకాంక్షల మేరకు పని చేయాలని సూచించారు. ఒంటిమిట్ట అభివృద్ధిపై ప్రత్యేకంగా మాట్లాడారు. పుణ్యక్షేత్రం అభివృద్ధితోపాటు స్థానికంగా కూడా ఉపాధి అవకాశాలను పెంచేలా ఉండాలన్నారు. ఒంటిమిట్ట పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని ఆదేశించారు. జాంబవంతుని విగ్రహం ఏర్పాటు చేసే ఐలాండ్ తో పాటు అన్ని ముఖ్య ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు ఉండాలన్నారు. ఒంటిమిట్ట పుణ్యక్షేత్రం సుదూర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు ఉండాలని ఆదేశించారు.

### విద్యుత్ సబ్ స్టేషన్లలో నకిలీ సర్టిఫికెట్లతో

# షిఫ్ట్ ఆపరేటర్ల ఉద్యోగాలు

కడప జిల్లాలో వెలుగు తీసిన బాగోతం

నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన 38 మందిపై వేటు

ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివ శంకర్ ఉత్తర్వులు

రాజంపేట ఏప్రిల్ 2 ప్రభాతవార్త



విద్యుత్ సబ్ స్టేషన్ల లో నకిలీ సర్టిఫికెట్లతో షిఫ్ట్ ఆపరేటర్ల ఉద్యోగాలుపొందిన వారి భాగోతం బయటపడింది. ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ కు అందిన ఫిర్యాదుతో పక్కా విచారణతో నకిలీ సర్టిఫికెట్ తో ఉద్యోగాలు పొందిన వారిపై వేటు వేస్తూ ఆయన ఉత్తర్వులు జారీ చేశారు.కడప జిల్లా పరిధిలో 38 మంది ఐటిఐ (ఎలక్ట్రీషియన్) చదవకుండానే పూర్తి చేసినట్లు ఫేక్ సర్టిఫికెట్లతో జాబ్లో చేరినట్లు విచారణలో వెల్లడైందని శివశంకర్ తెలిపారు.కడప పరిధిలో ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాల్లో చేరిన 38 మంది షిఫ్ట్ ఆపరేటర్లను తొలగించాల్సిందిగా ఆదేశించారు. కడప జిల్లాతో పాటు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కర్నూలు సహా పలు జిల్లాలలో కూడా నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందినట్లు వెలుగు చూసింది. అనర్హత నియామకాలు విచారణలో బయటపడ్డాయని సిఎండి వెల్లడించారు. లక్షల రూపాయలు ముడుపులు ముట్టజెప్పి ఉద్యోగాలు పొందినట్టు సమాచారం.





రాజధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల మహిళలు, మండల సమాఖ్యల ఆధ్వర్యంలో రంగోలీలు వేస్తూ, దీపాలు వెలిగిస్తూ ఆనందోత్సాహాలతో సంబరాలు నిర్వహించారు.

## చదువుతోపాటు క్రీడలు అవసరం..

### ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రధానం

వేంపల్లె :ఏప్రిల్ 02(ప్రభాత వార్త )



విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంత అవసరమని స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి చక్రపాణి రెడ్డి తెలిపారు. వార్షిక క్రీడా మహోత్సవాల్లో భాగంగా పాఠశాలలోని విద్యార్థులకు నాలుగు రోజుల పాటు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. గురువారం క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో ముఖ్యమని క్రీడా స్ఫూర్తి క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందడానికి క్రీడలు దోహద పడతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. ఇటువంటి క్రీడా పోటీలు వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అథ్లెటిక్స్, కబడి, కోకో, వాలీబాల్, రన్నింగ్ రేసులు తదితర క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. అనంతరం ఒకటి, రెండు, మూడు స్థానాల్లో నించిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




### అమరావతి ఒక త్యాగం

# అంతిమ విజయం అమరావతిదే



బద్వేలు అర్బన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

అమరావతికి కేంద్ర ప్రభుత్వం చట్టబద్దత కల్పిస్తూ నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక విజయం, ఇది ఆంధ్రరాష్ట్ర ప్రజలందరి విజయమ్మ డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం నిర్వహించిన సంబరాలలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రా రాష్ట్ర ప్రజలందరూ జరుపుకునే అతి పెద్ద పండుగలాంటి విజయం అమరావతి అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అకుంఠిత, దీక్షా పట్టుదలే ఇందుకు కారణమన్నారు. చీకటిని పారదోలుతూ అమరావతి రాష్ట్ర ప్రజలలో వెలుగులు తీసుకువచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి అమరావతితో గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. ఇది చారిత్రాత్మక ప్రజా విజయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, కొంకుల రాంబాబు, గాజులపల్లె శంకర్‌రెడ్డి, పాలకొండు రాజశేఖర్‌రెడ్డి, మాచుపల్లె క్రిష్ణారెడ్డి, చెరుకూరి రవికుమార్, జహంగీర్‌బాష సిమెంటు షరీఫ్ , మౌలాలి, పరిటాల వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులరెడ్డి, ప్రసాద్‌రెడ్డితో పాటు పలువురు టీడీపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



లోక్ సభలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిగా బిల్లు ఆమోదం. రాజంపేటలో ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ దీపాలంకరణలతో ప్రజలకు శుభాకాంక్షలు ప్రజల్లో హర్షాతిరేకాలు .ఇందులో భాగంగా రాజంపేట సబ్ కలెక్టర్ ఆఫీస్ విద్యుత్ దీపాలంకరణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

## అమరావతి చారిత్రక విజయంపై సంబరాలు



**సిద్ధవటం, ఏప్రిల్, 2 ప్రభాతవార్త:**
అమరావతి చారిత్రక విజయంపై సంబరాలు జరుపుకున్నారు. అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని సిద్ధవటంలో గురువారం టిడిపి నేతలు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకొని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర రాజధానిగా అమరావతిని చట్టసభల్లో తీర్మానంపై రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి జగన్మోహన్ రాజు ఆదేశాలతో పోలీస్ లైన్ క్రాస్ వద్ద నుండి బస్టాండ్ కూడలి వరకు బైక్ ర్యాలీ నిర్వహించామని, జై అమరావతి జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్, రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు, పార్లమెంటు ఉపాధ్యక్షులు నాగమునిరెడ్డి, రైతు విభాగపు కన్వీనర్ మల్లు వెంకట సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ప్రతినిధి పార్ల రాంప్రసాద్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, పార్ల శ్రీనివాసులు, జ్యోతి సుబ్బారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు తదితర టిడిపి నేతలు ప్రజలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి

**సిద్ధవటం ఏప్రిల్ 2 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన సిద్ధవటంలోని తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో గురువారం రాత్రిఉన్నత అధికారులు ఆదేశాలతో మేరకు అమరావతి చారిత్మాక విజయంపై దీపాలు వెలిగించి జై అమరావతి జై అమరావతి అంటూ నినాదాలు చేశారు కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మాధవిలత జూనియర్ అసిస్టెంట్ ప్రవీణాదేవి వీఆర్వో ప్రభాకర్ రెడ్డి, వీఆర్ఏ వెంకటపతి ద్వారా మహిళలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విమర్శలకు తావులేకుండా 5 ఏళ్లు పూర్తి



**నందలూరు, ఏప్రిల్ 02 ప్రభాతవార్త :**
నందలూరు సర్పంచ్ మోద పోతుల సుభాషిణి ఐదేళ్ల పదవీకాలాన్ని ఎలాంటి విమర్శలకు తావులేకుండా పూర్తి చేసి ఆదర్శంగా నిలిచారు. సర్పంచ్ పదవికి గౌరవం తీసుకువచ్చిన నాయకురాలిగా గుర్తింపు పొందారు. పదవీ కాలం ముగిసిన సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాజంపేట మాజీ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దుల విజయసాగర్, సుభాషిణి , రాము శాలువాతో సత్కరించారు. ఎద్దుల విజయసాగర్ మాట్లాడుతూ ఐదేళ్ల పాటు నిబద్ధతతో, నిష్పక్షపాతంగా పనిచేసి గ్రామపంచాయతీకి మంచి పేరు తీసుకువచ్చారని ప్రశంసించారు. విమర్శలకు తావులేకుండా పారదర్శకంగా పని చేసిన సర్పంచ్‌గా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో ఉప్పు శెట్టి సుధీర్, చక్రాల సాయినాథ్, జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, కుర్ర మణి యాదవ్, ఉప్పు శెట్టి రెడ్డయ్య, జయచంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, పంచాయతీ సిబ్బంది, యువకులు చందు, శ్రీకాంత్, గుండు ధన పాల్గొన్నారు.

## అమరావతి ఆమోదం పై స్పష్టత



**నందలూరు, ఏప్రిల్ 02 ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి నగరానికి పార్లమెంటు ఉభయ సభలు ఆమోదం తెలిపిన నేపథ్యంలో విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు గురువారం సాయంత్రం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలలో ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన ఉపాధ్యాయులు విద్యార్థులకు అమరావతి ప్రాముఖ్యత, పరిపాలనా కేంద్రంగా దాని పాత్రపై వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి ప్రియ, గౌరీ, గీత, రాజేంద్ర, గొంటు ముక్కల వెంకటరమణ, సురేష్, సంపత్ పవన్ కుమార్, డాక్టర్ శర్వాణి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధానిపై సంఘీభావం

**సిద్ధవటం, మార్చి 2 ప్రభాతవార్త**
వైకాపా, రాష్ట్రాన్ని మూడుముక్కలాట చేసి అమరావతి రైతులను దగా చేశారని ఏపీ రాజధాని అమరావతిని చట్టసభల్లో చట్ట భద్రత చేయడంపై దీపాలు వెలిగించి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా గురువారం రాత్రి మండలంలోని మాధవరం గ్రామంలో ఏపీ స్టేట్ నూర్ భాషా దూదేకుల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ అమరావతి రాజధానిపై చట్టసభల్లో తీర్మానం చేయడం హర్షించదగ్గ విషయమని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఆదేశాలతో ఇంటి గుమ్మం బయట దీపాలు బిగించి అమరావతి రాజధానిపై స్వాగతం పలికామని గత వైసిపి ప్రభుత్వం లో ఏపీ రాష్ట్రాన్ని మూడు రాజధానులు అంటూ వైకాపా మోసం చేసి ఏపీ రాష్ట్ర ప్రజలకు మోసం చేశారని అమరావతి రైతుల పైన తప్పుడు కేసులు పెట్టి వారి కుటుంబాలను సర్వనాశనం చేశారని ఆయన అన్నారు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధివైపు పరుగులు పెడుతుందని అన్నారు రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎలక్షన్లో కూటమి విజయభేరి తథ్యమన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్రయ్య, ఐ టి డి పి మండల అధ్యక్షులు హరి ప్రసాద్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు షేక్ కమాల్ బీ మాధవరం గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మామిళ్ళ మురళి, బూత్ ఇన్చార్జులు రామ కృష్ణ, ఖాదర్ బాషా, పంచాయతీ వార్డు మెంబర్లు, మహబూబ్ బాషా, ఐ టి డి పి మాధవరం, ప్రధాన కార్యదర్శి సుబ్బరామయ్య తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మొక్కలు నాటిన వైద్యులు



**సిద్ధవటం ఏప్రిల్ 2 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన సిద్ధవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలో గురువారం మొక్కలు నాటారు ఈ సందర్భంగా వైద్యాధికారి బాలకొండ్రాయుడు మాట్లాడుతూ తమిళనాడు, మహారాష్ట్రలకు చెందిన వైద్యులు ప్రశాంత్ బాలకిషన్, గత రెండు రోజులుగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వైద్య సిబ్బందికి సలహాలు సూచనలు అందించి పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందేటట్లు వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారని తెలిపారు వైద్యశాల ప్రాంగణంలో పర్యావరాన్ని పెంచేందుకు మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు అనంతరం డాక్టర్, బాలకిషన్ ప్రశాంత్ కు వైద్య సిబ్బంది ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్, ప్రకాష్, వరప్రసాద్, మహిళా వైద్యాధికారులు డాక్టర్ జోష్న, ప్రశాంతి, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం వినియోగించుకున్న విద్యార్థులు

**యర్రగుంట్ల ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**
యర్రగుంట్ల మండల పరిధిలోగల పోట్లదుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో వెంకటరమణయ్య ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు స్వచ్ఛరథం వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు తమ వద్ద ఉన్న చెత్తాచెదారాలను స్వచ్ఛ రథంలో ఇచ్చి గృహ అవసరాలకు ఉపయోగపడే వస్తువులు, తినుబండారాలను తీసుకున్నారు.



## మార్కెట్ గెజిట్ రూపకల్పనతో అధిక భారం

**ప్రొద్దుటూరు రూరల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త**
ప్రొద్దుటూరు మున్సిపల్ మార్కెట్ కు సంబంధించి గెజిట్ రూపకల్పన వల్ల ప్రజలకు అధిక భారం పడుతుందని వెంటనే రద్దు చేయాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, చింతకుంట షేక్ ఖాజా డిమాండ్ చేశారు. గురువారం మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఏడాది గెజిట్ వద్దు పరిచిన పన్ను వసూళ్ల కు భిన్నంగా ప్రస్తుత గెజిట్లో గతంలో రూ.150 ఉన్న వాటికి రూ.750, రూ.200లు నుంచి రూ.400, రూ.50 నుంచి రూ.100 పెంచారన్నారు. శివాలయం రోడ్డులో పూలు, గంపలు రూ.80 కడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడలేని విధంగా రేట్లు పెంచారని మండిపడ్డారు. 33 శాతం పెంచాల్సింది పోయి సుమారు ఐదు రెట్లు వరకు పెంచడం దారుణం అన్నారు. కమిషనర్ కు అవగాహన లేదని అంతా వరద కనుసన్నల్లో గెజిట్ రూపకల్పన జరిగిందని విమర్శించారు. ఎక్కడైనా గెజిట్ రూపకల్పన చేసేటప్పుడు అందరికీ పిలిచి వారి అభిప్రాయాలు అడిగి ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వాటిని పరిగణలో తీసుకొని , సమయం తీసుకొని తయారు చేయాలి కానీ ఇక్కడ మాత్రం విరుద్ధంగా ఎవరి అభిప్రాయం లేకుండా ఈ గజిట్ రూపకల్పన చేశారని ఆరోపించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో రెండు నెలల నుంచి ఈ గెజిట్ కు సంబంధించి తాము అడిగిన గెజిట్ విడుదల చేయలేదని తీరా పదవి కాలం అయ్యాక ఇలా చేశారని విమర్శించారు. తాము పదవిలో ఉంటే కౌన్సిల్లో ఎలాంటి పరిస్థితుల్లో వీటిని ఆమోదం తెలిపేవారు కాదని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలు ,వ్యాపారస్తులు అంటే వరదకు చిన్న చూపు అని విమర్శించారు. తెలుగు రాష్ట్రాల్లో ఏ మున్సిపాలిటిలో కూడా ఇలాంటి రేట్లు లేవని ఉంటే చుపియాలని వరదకు సవాల్ విసిరారు. ఈ విషయంలో జెసికి సరైన సమాచారం లేక ఆమోదం తెలిపారని మరోసారి పది సార్లు ఆలోచించి ఇలాంటి వాటిపై ఆమోదం తెలపాలని జెసి కు విజ్ఞప్తి చేశారు. గెజిట్లో ఉన్న రేట్లు సవరించకుంటే తాము న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. రాజన్న క్యాంటీన్ ప్రాంగణంలో మున్సిపాలిటీ బిల్డింగ్ కట్టి బాడుగ కు ఇస్తే లక్షల ఆదాయం వస్తుందని సూచించారు. అన్ని మున్సిపాలిటీ నుంచి గెజిట్లు తెప్పించి తాము చూశామని ఇంత రేట్లు ఎక్కడ లేవని వెంటనే గెజిట్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



## పదవి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజాసేవకే ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 2 ప్రభాతవార్త**
కొత్తపల్లి పంచాయతీ పరిధిలో పదవి ఉన్నా లేకున్నా సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి నిత్యం ప్రజాసేవకే ప్రాధాన్యత ఇవ్వాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సూచించారు. గురువారం కొత్తపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మరియు వార్డు సభ్యుల వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు కొత్తపల్లి సర్పంచ్‌గా వార్డు మెంబర్లుగా నేటితో ఐదు సంవత్సరములు పూర్తి చేయడంతో వారి పదవి కాలం ముగిసింది అన్నారు ఈ సందర్భంగా పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాసేవకే అంకితం కావాలని తెలిపారు. రాష్ట్రంలో శాశ్వత రాజధానిగా అమరావతికి ఆమోదం తెలుపుతూ పార్లమెంటు బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఇది శుభ పరిణామం అని పేర్కొన్నారు. రాజధాని అమరావతిపై అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాజధానితోపాటు పోలవరం అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జెబీ ఉల్లా సర్పంచుల సంఘం సలహాదారులు ప్రభాకర్ రెడ్డి వార్డు మెంబర్లు కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి షాకీర్ హుస్సేన్ మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలి

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ హెచ్చరిక**




**బద్వేలు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడం పేద, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నదని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. నెట్వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం సుమారు రూ.3000 కోట్ల బకాయిలు చెల్లించకపోవడంతో సేవలు నిలిచిపోయాయని ఆరోపించారు. గురువారం భగత్ సింగ్ నగర్లో నిర్వహించిన సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బందేల ఓబయ్య, జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్. చంద్రశేఖర్ మాట్లాడారు. ఆసుపత్రి యాజమాన్యాలు బకాయిల కారణంగా మూడోసారి సమ్మెకు దిగాల్సి వచ్చిందని, దీంతో పేద ప్రజలు ఉచిత వైద్య సేవలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నెట్వర్క్ ఆసుపత్రులతో చర్చలు జరిపి బకాయిలను విడుదల చేసి ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెద్ద ప్రాజెక్టులు, ఇతర ఖర్చులకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడా అమలు చేయలేదని ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలు, ఆరోగ్యశ్రీ నిధులు తక్షణమే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ జిల్లా కన్వీనర్ బండి అనిల్ కుమార్, పార్టీ నాయకులు ఎం. విజయరావు, కె. బాబు, మహబూబ్ బాషా, జయరామరాజు, చంద్రపాల్, చంగల్ రాయుడు, నారాయణ, రంతు బాషా, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు స్వీకరణ

**రాజుపాళెం, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో గల శ్రీ చెన్నకేశవ, శ్రీ సంజీవరాయ, భీమలింగేశ్వర స్వామి ఆలయాల నూతన ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వాహక అధికారి తెలిపారు. ప్రభుత్వ దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ వారు గురువారం వెల్లాల దేవస్థానం ధర్మకర్తల సభ్యుల నియామకం కొరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు కడప జిల్లా దేవాదాయ శాఖ అధికారికి 20 రోజుల లోపల దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## సచివాలయంలో పాసుబుక్కులు పంపిణీ



**కలసపాడు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**
మండలంలోని రాజుపాలెం గ్రామంలో గురువారం మండల డిప్యూటీ తహసిల్దార్ పామూరు బాలిరెడ్డి అధ్యక్షతన పాసుబుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలిరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పాసుబుక్కులు అందజేస్తారని విలేకర్ల సమావేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు వెంకటసుబ్బారెడ్డి, పాలకొండ రమణారెడ్డి, వెంకటసుబ్బమ్మ రైతులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధాని ప్రకటించడంపై హర్షం

**కలసపాడు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**
మండలంలోని స్థానిక మూడు రోడ్ల కూడలిలో గురువారం సాయంత్రం కూటమి నాయకులు కేంద్ర ప్రభుత్వం అమరావతి రాజధాని ప్రకటనపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మిఠాయిలు పంచుతూ బాణసంచా కాల్చారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బుసిక శ్రావణ్ కుమార్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రోషి రెడ్డి, గంగసాని వెంకటరెడ్డి, వెంకటరెడ్డి, సుధాకర్, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిపనులలను త్వరితగతిన పూర్తి చేయాలి. ఎమ్మెల్యే పుట్టా





**చాపాడు. ఏప్రిల్2. ప్రభాతవార్త :**
గ్రామాలలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యేపుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. గురువారం మండలంలోని భద్రిపల్లె గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ గుత్తి మల్లీశ్వరి ఆధ్వర్యంలో 20 లక్షలవ్యయంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన వైకుంఠధామం( స్మశాన వాటిక,) ఆరులక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికై ప్రభుత్వము నుండి రావలసిన నిధులను తీసుకువచ్చేందుకు తన వంతు బాధ్యతగాకృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో పెండింగ్లో ఉన్న స్మశాన వాటికలను పూర్తి చేయాలని ఆదేశించారు. రాజధాని అమరావతి పార్లమెంటులో చట్టబద్ధత కావడం శుభపరిణామం అన్నారు. అనంతరంస్థానిక టిడిపినాయకుడు గుత్తివీరనారాయణ యాదవ్, సర్పంచ్ మల్లీశ్వరి దంపతులు ఎమ్మెల్యేను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, రమాకుమారి, ఎంపీడీవో మధుసూదన్, పంచాయతీ కార్యదర్శిచంద్రశేఖర్ మండల టిడిపి అధ్యక్షుడు. వై.వెంకటసుబ్బారెడ్డి. కే సి కెనాల్ ప్రాజెక్టు వైస్ చైర్మెన్ గురివిరెడ్డి. మాజీ జెడ్పిటిసి మేకల బాబు, అల్లాడుపల్లి సొసైటీ చైర్మన్ నర్సింహారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ పరిస్థితులను అధిగమించి పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు





**ముద్దనూరు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని బొందలకుంట రైతు సేవ కేంద్రం ఆవరణలో గురువారం జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో వాతావరణ మార్పుల వలన కలిగే ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే విధంగా పంటల సాగు పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని డిఆర్సి వ్యవసాయ అధికారిని కే స్వాతి ఆధ్వర్యంలో చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ప్రతి సీజన్లో భూసార పరీక్షలను చేసుకుని వాటి ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకోవాలి అన్నారు. పంటలలో బెట్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆయా రకాల ఏరువులతో సూచించిన మేరకు పిచికారి చేసుకుంటే బెట్ట నుండి పంటలను కాపాడుకోవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు కల్పన, పకృతి వ్యవసాయ సిబ్బంది నుజహాత్,ముని భూపాలుడు, రమణయ్య, శ్రీదేవి, రాధిక, యమున, పుష్ప, సల్మా, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి..

**యర్రగుంట్ల ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**
కొండాపురం రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కిందపడి వ్యక్తి మృతి చెందినట్లు యర్రగుంట్ల జీఆర్పిఎఫ్ ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు ఆయన తెలిపిన వివరాల మేరకు గురువారం ఉదయం ముంబై వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు కింద పడి వ్యక్తి మృతి చెందాడని మృతుడు లావనూరు గ్రామానికి చెందిన చిన్నుగాళ్ల గోపాల్ (70) గా గుర్తించామన్నారు. మృతుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించామని. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## కడప జెడ్పీ సీఈఓ ఓబులమ్మకు సన్మానం

**పులివెందుల,ఏప్రిల్ 3,ప్రభాతవార్త :**
కడప జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) ఓబులమ్మ కు వీడ్కోలు సందర్భంగా నిర్వహించిన సమావేశం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి పాల్గొని, ఓబులమ్మను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ, ఓబులమ్మ సీఈఓగా జిల్లా పరిషత్ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల సమస్యల పరిష్కారంలో ఆమె చూపిన నిబద్ధత ప్రశంసనీయమని తెలిపారు. ప్రజాప్రతినిధులతో సమన్వయం సాధిస్తూ పాలనాపరమైన అంశాల్లో తీసుకున్న చర్యలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఆమె అందించిన సేవలు జిల్లాకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని ఓబులమ్మతో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.




## శాశ్వత రాజధానిగా అమరావతికి ఆమోదం అభినందనీయం

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంటు ఆమోదం తెలపడం అభినందనీయమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పేర్కొన్నారు. గురువారం పార్లమెంట్ లో అమరావతి బిల్లు ఆమోదంపై ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గారి ఆదేశానుసారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు లో సంబరాలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద జాతీయ పతాకంతో జై అమరావతి జై జై అమరావతి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో అమరావతి బిల్లు ఆమోదం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరి, అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతి ఆంధ్రుడికి గర్వకారణం అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహమ్మద్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం డైరెక్టర్ శ్రీనివాసాచారి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.యస్ జబీవుల్లా, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి,ఇవి సుధాకర్ రెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, టిడిపి రాజుపాలెం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, శివాలయం చైర్మన్ వంగల నారాయణరెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, బచ్చల ప్రతాప్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమానికే అధిక ప్రాధాన్యత



**దువ్వూరు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇస్తూ పరిపాలన కొనసాగిస్తుందని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చల్లబసాయి పల్లె గ్రామంలో 45 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని అలాగే ఇడమడక గ్రామంలో 25 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఇడమడక గ్రామంలో ఇప్పటికే 40 లక్షల మేర సిమెంట్ రోడ్లు వేశామని తెలిపారు. ఇడమడక, జాతీయ రహదారికి వచ్చేందుకు సరైన రహదారి లేకపోవడంతో రైతులు, ప్రజలు ఇబ్బంది పడేవారని ఆ రహదారిని పూర్తిగా సిమెంట్ రోడ్డు వేయడంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్లు, స్మశాన వాటికల అభివృద్ధి, తదితర వాటిని చేపట్టామన్నారు. రాష్ట్రానికి స్వతంత్ర రాజధాని లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడేవారని, శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తించారన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, చల్లబసాయి పల్లె మాజీ సర్పంచ్ హరినాథ్ రెడ్డి, సర్పంచ్ చంద్రకళ, తాటి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఏఈ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## రాజధాని అమరావతి చట్టబద్రత హర్షనియం



**కడప కార్పొరేషన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**
ఏపీ రాష్ట్ర ప్రజలు గర్వించదగ్గ విషయమని, అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించిన కారణంగా రాబోయే రోజుల్లో అమరావతిని ఒక ఇంచు కూడా కదిలించలేరని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్.అమీర్ బాబు అన్నారు. గురువారం కడప కోపరేటివ్ కాలనీలో దీపాలు గురించి ఏపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతిని సీఎం చంద్రబాబు నాయుడు నిర్మిస్తారని చెప్పారు. భావితరాలు ముమ్ముందు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అమరావతిని నియమిస్తారని చెప్పి ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కడప నగర ఉపాధ్యక్షులు 15 వ డివిజన్ ఇంచార్జ్ కొండా సుబ్బయ్య, తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, 47వ డివిజన్ ఇంచార్జ్ కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రఫీ ఖాన్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, పర్వేజ్, కడప జిల్లా బీసీ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి పాల్గొన్నారు.

## ఒకే రాష్ట్రానికి ఒకే రాజధాని' నిబద్ధత సాకారం



**పులివెందుల,ఏప్రిల్ 2, ప్రభాత వార్త :**
అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా నిలబెట్టే దిశగా లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లులు ప్రవేశపెట్టడం రాష్ట్ర చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలిచిందని టీడీపీ నాయకుడు బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని కూటమి పార్టీల శ్రేణులు హర్షాతిరేకాలతో స్వాగతిస్తున్నాయని తెలిపారు. దేశంలోని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లుకు మద్దతు తెలపడం ఆంధ్రప్రదేశ్ ప్రజల గెలుపుగా అభివర్ణించారు. ఒకే రాష్ట్రానికి ఒకే రాజధాని అన్న తమ నిబద్ధత నేడు నిజమైందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. సైబరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టిన విధంగా అమరావతిని కూడా అభివృద్ధి చేస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదే సమయంలో, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో ఆడిన రాజకీయానికి నేడు ముగింపు పలికిందని విమర్శించారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా అమరావతి అభివృద్ధి ప్రతి ఒక్కరికి గర్వకారణమని బీటెక్ రవి అన్నారు. బెంగళూరు- అమరావతి, అనంతపూర్ -అమరావతి మధ్య వేగవంతమైన రవాణా సదుపాయాలు రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశలు తీసుకురానున్నాయని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక విజయానికి కృషి చేసిన ఎంపీలు, ఉద్యమకారులు, ప్రజలకు ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ కోదండ రామాలయంకు
## 20,060 నీటి బాటిల్ పంపిణి

**సుండుపల్లె, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**
శ్రీరామ నవమి శుభసందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా విచ్చేసిన భక్తులకు, శ్రీ కృష్ణ యాదవ సంఘం ఇండియా కువైట్ తరఫున 20,060 త్రాగునీటి బాటిళ్ళు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు ఎన్ ఆర్ ఐ కంచన.రెడ్డి శేఖర్ తెలిపాడు. ఈ మహోన్నత సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి మార్గదర్శకత్వం అందించిన వ్యవస్థాపకులు బిళ్ళా రమేష్ యాదవ్, అధ్యక్షులు శ్రీమతి తుమ్మల నారాయణమ్మ యాదవ్, ఉపాధ్యక్షులు ఆవుల సుబ్రహ్మణ్యం యాదవ్,ఈ పవిత్ర కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న గోగుల శివ యాదవ్, బిళ్ళా చంద్రయ్య యాదవ్, బిళ్ళా గంగాధర్ యాదవ్, బిళ్ళా కృష్ణమూర్తి యాదవ్, బిళ్ళా సుబ్రహ్మణ్యం యాదవ్, కొత్తపల్లి గోపాల్ యాదవ్, బజారు నాగార్జున, కొత్తపల్లి బాలాజీ, కమతం లోకేష్, మల్లెల శివకుమార్, నాగినేని శివాజీ, నాగినేని శ్రీను, నాగినేని కార్తీక్, నక్క కార్తీక్, ఆవుల సుబ్రహ్మణ్యం, బత్తల శశికుమార్, నక్క జనార్దన్, వీరగాని వెంకటసుబ్బయ్య యాదవ్, బబ్బే జనార్ధన్ యాదవ్, మరియు మహిళలు కోడి రాణెమ్మ బిళ్ళా సులోచన, బిళ్ళా తేజావతి, ముద్దం పద్మావతి, ఆలా నాగవేణి, మరియు యాదవ్ సంఘ సభ్యులందరూ ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఎంతో ఆనందదాయకం. వీరి కృషితో పాటు మరియు కమిటీ సభ్యులు సహాయ సహకారాలు విశేషంగా నిలిచాయి. అలాగే ఈ పవిత్ర కార్యక్రమంలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి మరియు మహిళలు, యాదవ్ సంఘ సభ్యులందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు.



# నిజాలు బయటపెట్టగానే దిగజారుడు విమర్శలు

**పులివెందుల, ఏప్రిల్ 2 , ప్రభాతవార్త :**
బైరైటీస్ అంశంపై వెలువడిన వార్తల నేపథ్యంలో సాక్షి మీడియాపై వస్తున్న విమర్శలను ఖండిస్తూ స్థానిక నేతలు స్పందించారు. పట్టణంలోని స్థానిక జగన్ క్యాంప్ కార్యాలయం నందు గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసిపి నేతలు మాట్లాడుతూ ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం మాత్రమే సాక్షి లక్ష్యమని, ఎల్లో మీడియా తరహాలో వాస్తవాలను వక్రీకరించడం తమకు అలవాటు కాదని స్పష్టం చేశారు. మైనింగ్ లీజు వ్యవహారంలో అన్యాయం జరిగిందని పేర్కొంటూ నయంతుల్లా అనే వ్యక్తి స్వయంగా గౌరవ ఎంపీని కలిసి తన సమస్య వివరించాడని తెలిపారు. దీనిపై స్పందించిన ఎంపీ బాధ్యతగా జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారని, అయితే ఎంపీ స్వయంగా నయంతుల్లాను కలెక్టర్ వద్దకు తీసుకెళ్లారన్న ప్రచారం వాస్తవం కాదని చెప్పారు. ఇక తొండూరు, లింగాల మండలాల్లో భూముల ఆక్రమణలపై వచ్చిన ఆరోపణల విషయంలో, సంబంధిత భూములపై ఇప్పటికే కోర్టులో పలు సివిల్ కేసులు నమోదు అయ్యాయని వివరించారు. ఈ కేసులపై న్యాయస్థానం విచారణ జరిపి, ప్రస్తుతం సాగు చేస్తున్న వారే కొనసాగించాలని స్టేటస్ కో ఇచ్చిందని పేర్కొన్నారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలను పదేపదే ప్రస్తావించడం సముచితం కాదని అభిప్రాయపడ్డారు. టిఫిన్ బైరైటీస్ వ్యవహారంపై మాట్లాడుతూ, 2014 నుంచే తమ నాయకులు లైజనింగ్ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అక్రమ మైనింగ్ జరిగి ఉంటే ప్రభుత్వం లేదా సంబంధిత సంస్థలు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, కానీ అలాంటి చర్యలు ఎక్కడా కనిపించలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆరోపణలు చేయడం అనవసరమని అన్నారు. రైతు సమస్యలపై కూడా స్పందిస్తూ, గతంలో అరటి ధరలపై గొప్పలు చెప్పుకున్న వారు ప్రస్తుతం మొక్కజొన్న, అరటి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై స్పందించడం లేదని విమర్శించారు. ఈ సమస్యలను ఎంపీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కాలంలో పులివెందుల అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం కూటమి పాలనలో పరిస్థితులు మారాయని ఆరోపించారు. హౌసింగ్ కాలనీలు, కదిరి రోడ్ ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని, అలాగే పలు మండలాల్లో జూదశాలలు విస్తరిస్తున్నాయని తీవ్ర విమర్శలు చేశారు. వేముల మండలంలో నిల్వ ఉన్న బైరైటీస్ అక్రమ రవాణాపై కూడా ఆరోపణలు గుప్పించారు. ఇలాంటి చర్యలు జరుగుతున్న నేపథ్యంలో ఇతరులపై ఆరోపణలు చేయడం తగదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్ర మంలో తొండూరు మండల కన్వీనర్ భూమిరెడ్డి రవీంద్రనాథ రెడ్డి, లింగాల మండల కన్వీనర్ బాబు రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర నూర్బాష మాజీ ఛైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

## హనుమంతుడు ధైర్యానికి ప్రతీక
## శక్తి సామర్థ్యాలకు ప్రతిరూపం



**వేంపల్లి:ఏప్రిల్ 02(ప్రభాత వార్త )**
హనుమంతుడు ధైర్యానికి ప్రతీకఅని, శక్తి సామర్థ్యాలకు ప్రతిరూపమని, మహా పండితుడు, బలవంతుడు అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నాయకులు వేంపల్లి లో ఆంజనేయుని విగ్రహానికి పూలమాలవేసి హనుమజ్జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ చైత్ర శుద్ధ పూర్ణిమనాడు వాయుదేవుని అంశతో వానర వీరుడు కేసరి, అంజనీదేవి పుణ్య దంపతులకు ఆంజనేయుడు జన్మించారన్నారు. ఆంజనేయుడు మహాబలశాలి, పరాక్రమవంతుడు, ధైర్యవంతుడు బుద్ధిశాలి, పండితుడు, కార్యసాధకుడు గాలి కంటే వేగంగా పయనించగలడు. పర్వతాలను సైతం పెకలించగలడు. అవసరమైతే సూక్ష్మ స్వరూపాన్ని, అవసరమైతే విశ్వరూపం ప్రదర్శించగలడు. భక్తాగ్రేసరుడు .శ్రీరామ భక్తుడుగా భక్తుడు అంటే ఎలా ఉండాలో సమాజానికి ఆంజనేయుడు తెలియచేశాడు. హనుమంతుడు లేకపోతే రామాయణ మహా కావ్యమే లేదని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,. ఐచర్ రమణ, నామా వినయ్, భక్తుడు పసుపులేటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధత ప్రజల గర్వకారణం



**వేంపల్లె:ఏప్రిల్ 02(ప్రభాత వార్త )**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడాన్ని దేశ పార్లమెంటు వేదికపై ఘనంగా ప్రకటించడాన్ని రాష్ట్రవ్యాప్తంగా సంబరాలతో స్వాగతించారు. "నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ – నా రాజధాని అమరావతి" అని ఐదుకోట్ల మంది గర్వంగా నినదిస్తున్న ఈ చారిత్రాత్మక సందర్భాన్ని జనసేన పార్టీ ఘనంగా జరుపుకోవాలని కేంద్ర కార్యాలయం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ నేతృత్వంలో దీపాలు వెలిగించారని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజధాని సాధనలో అమరావతి రైతులు, మహిళలు చేసిన త్యాగాలను గుర్తుచేసుకుని, ఆ పోరాటానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎలా అండగా నిలిచారో ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఒకే రాష్ట్రానికి ఒకే రాజధాని – అదే అమరావతి అనే నమ్మకంతో జరిగిన పోరాటం ఫలితంగా ఈ విజయం సాధించబడిందని దాసరి రవిశంకర్ స్పష్టం చేశారు. ప్రతి జనసేన పార్టీ కార్యకర్త ఈ ఘన సందర్భాన్ని ఉత్సాహంగా జరుపుకొని అమరావతికి తమ మద్దతును చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## అమరావతి చట్టబద్ధతపై టిడిపి శ్రేణులు సంబరాలు



**వేంపల్లె:ఏప్రిల్ 02(ప్రభాత వార్త )**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో టపాసుల మోతతో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నాయకులు పాపి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ మహమ్మద్, డక్కా రమేష్, మడక శ్రీనివాసులు, జబీబుల్లా, రెడ్డయ్య, ఫయాజ్, గండికోట శివ, అనిల్, మదార్ మరియు బాల ప్రతాప్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పంచాయతీ
## వేలం పాటలు

**దువ్వూరు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన దువ్వూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం 2026, 27వ సంవత్సరానికి చెందిన బస్టాండ్, పంచాయతీ గదులు అలాగే దినసరి మార్కెట్ ను గురువారం వేలం వేయగా ఈ వేలంపాటలో 6 మంది పాల్గొన్నారు. 2 లక్షల 40 వేల రూపాయలకు దువ్వూరుకు చెందిన రాఘవ పాడుకున్నాడు. అలాగే పంచాయతీకి చెందిన గదులను ఎన్నడూ లేని విధంగా ఎక్కువ వేలంపాట దారులు పాడుకోవడంతో గ్రామ పంచాయతీకి గణనీయమైన ఆదాయం వచ్చింది. ఒక్కొక్క గదికి 7300, 6700, 7100తో లబ్ధిదారులు పాడుకున్నారు. ఈ మొత్తాలను వెంటనే లబ్ధిదారులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రాయుడు, ఈఓపీఆర్డీ హరికృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి బిల్లు చట్టబద్ధత సంబరాల వెల్లువ



**ముద్దనూరు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**
కడప జిల్లా తెలుగుదేశం జిల్లా అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పిలుపు మేరకు గురువారం నాడు పట్టణమునందు ముస్లిం మైనార్టీ నాయకుడు అబ్దుల్ ఖాదర్ తెలుగుదేశం జెండాను ఆవిష్కరించి కొవ్వొత్తులను వెలిగించి అమరావతికి తమ మద్దతు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఆంధ్రుల ప్రజా రాజధాని అమరావతి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ అమరావతిని రాష్ట్ర రాజధానిగా అధికారికంగా ప్రకటించిన సందర్భం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఓ చారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. కూటమి ప్రభుత్వంతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచులకు వీడ్కోలు సందర్భంగా సన్మానం



**మైదుకూరు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**
మైదుకూరు మండలంలోని గ్రామ సర్పంచులకు ఎంపీడీవో శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో వీడ్కోలు సందర్భంగా అందరికీ ఘన సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామపంచాయతీలో సర్పంచులుగా గెలిచి పంచాయతీ గ్రామాలకు ప్రజలకు అభివృద్ధి పథంలో నడిపించే సర్పంచి పదవి ఎంతో ఉన్నతమైనదని గ్రామాలు అభివృద్ధి పథంలో నడిపించాలంటే సర్పంచులది పాత్ర చాలా విలువైనది. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రజల మన్నులు పొంది ప్రజా అవసరాలను గుర్తించి పంచాయతీ గ్రామాలలో అభివృద్ధి నిధులు తీసుకురావడం, ప్రజలను చైతన్య పరచడం, కేంద్ర ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందించాలని నిరంతరం కృషి పట్టుదల సర్పంచుల సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతి సర్పంచులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో ఫేర్వెల్ సందడి



**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**
సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మరియు డిప్లమో చివరి ఏడాది విద్యార్థుల కోసం ఘనంగా ఫేర్వేల్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యను సమర్థవంతంగా వినియోగించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ కష్టపడి పని చేయడం ద్వారా మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందన్నారు. వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ మీరు ఎంతటి గొప్ప స్థాయిలో ఉన్నా కళాశాల పేరును నిలబెట్టేలా ప్రవర్తించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ అలరించారు. విద్యార్థులు కాలేజీ రోజులను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు సందేశాలు తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండి తమ తల్లిదండ్రులకు కళాశాలకు మంచిపేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన డీసీసీ బ్యాంక్ చైర్మన్

**బద్వేలు అర్బన్ ,ఏప్రిల్ 2 , ప్రభాతవార్త :**
ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి హెలిప్యాడ్ వద్ద పూలబొకేను అందించి వారికి స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో పలు సమస్యలు మరియు అభివృద్ధిపై చర్చించారు. అనంతరం ముఖ్యమంత్రికి ఆయన ప్రత్యేక స్వాగతం పలికారు .



## అమరావతికి చట్టబద్ధత కల్పించిన
## కేంద్రానికి కృతజ్ఞతలు: సుప్రజ



**బద్వేల్ అర్బన్ ,ఏప్రిల్ 2, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని బద్వేల్ ఏఎంసీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లు ఆమోదింపజేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా కు రాష్ట్ర ప్రజల తరఫున ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ప్రక్రియలో సహకరించిన ఏపీ బీజేపీ నాయకత్వానికీ ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగు ప్రజల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ఇప్పటికే రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. అమరావతి అభివృద్ధితో రాష్ట్రానికి మరింత పురోగతి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దేవి రెడ్డి బ్రహ్మారెడ్డి ఘన సత్కారం



**బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**
బద్వేల్ ప్రాంతం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ అవసరం వచ్చిన సలహాలు సూచనలు ఇవ్వడంలో సీనియర్ అడ్వకేట్ దేవిరెడ్డి బ్రహ్మారెడ్డి ఎంతగానో సేవలు అందిస్తున్నారని మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, చక్రపాణి అన్నారు, స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు సీనియర్ అడ్వకేట్ దేవి రెడ్డి బ్రహ్మారెడ్డి ని గురువారం సాయంత్రం మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, చక్రపాణిలు మర్యాదపూర్వకంగా కలిశారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ అసోసియేషన్ అభివృద్ధికి ఆయన కృషి చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. బద్వేల్ ప్రాంత ప్రజలకు అవసరమైన సందర్భాలు తగిన న్యాయ సలహాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని వారు కోరారు.

## స్థానిక ఎన్నికల్లో అందరు
## కలిసికట్టుగా పనిచెయ్యండి

**వేంపల్లె:ఏప్రిల్ 02(ప్రభాత వార్త )**



ఒంటిమిట్ట శ్రీకోదండరామయ్య స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏపి సిఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా వేంపల్లెకు చెందిన యువనేత దిల్మాంగే, ముఖ్యమంత్రిని కలిశారు. సిఎం చంద్రబాబుకు పుష్పాలు అందజేశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి), దిల్మాంగే ని ముఖ్యమంత్రికీ పరిచయం చేశారు. అనంతరం పార్టీ బలోపేతానికి, పటిష్ఠతకు మరింత బాధ్యత కలిగి పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే స్థానిక ఎన్నికల్లో అందరు కలిసికట్టుగా పని చేసి విజయం సాధించాలని అయన సూచించారు.

## అమరావతి రాజధానికి చట్టబద్ధత
## ఒక చరిత్రత్మక విజయం..




**సుండుపల్లె, ఏప్రిల్ 02,ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని చట్టబద్ధంగా ప్రకటిస్తూ పార్లమెంటులో తీసుకున్న నిర్ణయం ప్రతి ఆంధ్రుడికి గర్వకారణం చెప్పుకుంటూ బుధవారం 5:30 గంటల సమయంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెప్పిడి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి ధన్యవాదాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు జనసేన పార్టీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య యూనివర్సిటీ భూ ఆక్రమణలపై
## టిఎన్ఎస్ఎఫ్ సీఎంకు ఫిర్యాదు
### విచారణకు కలెక్టర్‌కు ఆదేశం

**రాజంపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**



గత వైకాపా ప్రభుత్వ హయాంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్యం తాళ్లపాక చెరువులో కూడా అక్రమ నిర్మాణాలు చేపట్టారని, ప్రభుత్వానికి పన్నులు కూడా చెల్లించకుండా వేధిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబుకి టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలి శివకుమార్ ఫిర్యాదు చేశారు. గురువారం ఒంటిమిట్టలో టిడిపి అధిగృహంలో సీఎంను కలిసి ఈ మేరకు ఫిర్యాదు అందజేశారు. 46.81 లక్షల గ్రామ పంచాయతీ పన్నుల ఎగవేత పై వెంటనే స్పందించి అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరిని విచారణకు ఆదేశించారు. ఈ సందర్భంగా పోలి శివకుమార్ మాట్లాడుతూ అన్నమాచార్య యూనివర్సిటీ భూ భాగోతం బట్టబయలు కాబోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## అమరావతి చట్టబద్ధత చారిత్రాత్మక విజయం

**రామసముద్రం ఏప్రిల్ 2 ప్రభాతవార్త**
పార్లమెంట్ లో అమరావతి రాజధాని బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రప్రదేశ్ చరిత్ర లో ఒక సువర్ణ అధ్యాయమని మండలటిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ లో గురువారం రాత్రి బానాసంచాలు కాలుస్తూ కొవ్వొత్తులువెలిగించి సంబరాలు చేసుకున్నారు. విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడు ఢిల్లీ పార్లమెంట్ లో అమరావతి రాజధాని బిల్లు ఆమోదం పొందడం చాలా సంతోషంగా ఉన్నదని, పక్క రాష్ట్ర నాయకులు, ప్రజలు రాజధాని పేరు లేని రాష్ట్రం మీదని ఏద్దేవా చేసేవారని ఇప్పుడు ఎవరూ ఏమి మాట్లాడలేని పరిస్థితి తీసుకువచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉపముఖ్య పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారాలోకేష్‌లకు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అమరావతికి చట్టబద్ధతపై బద్వేల్‌లో సంబరాలు

**బద్వేలు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిన సందర్భంలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించడం పట్ల బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కె. విజయమ్మ మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అసాధ్యాన్ని సుసాధ్యం చేసి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీకి, అలాగే రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నారా చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్‌లకు రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ఇప్పటికే రాష్ట్రానికి భారీ స్థాయిలో నిధులు మంజూరు చేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని బద్వేల్ పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ప్రజలకు మిఠాయిలు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు.





# ఒంటిమిట్ట పుణ్యక్షేత్రం అభివృద్ధిపై చంద్రబాబు నిర్ణయం చరిత్రాత్మకం

**రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య**

**రాజంపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి పుణ్యక్షేత్రం అభివృద్ధి కోసం ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటు చేయాలంటూ గురువారం టిటిడి గెస్ట్ హౌస్ లో జరిగిన అధికారుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇవ్వడం హర్షణీయమని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు. ఒంటిమిట్ట దేవాలయ కోసం ఒంటిమిట్ట అభివృద్ధి కోసం నారా చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి అద్వితీయమని, రామాలయంలో మట్టి రాజుల కాలంలో నిర్మించిన దేవాలయానికి సంబంధించి మట్టి రాజుల ఘన కీర్తిని రామాలయం లోని శిలా శాసనాలలో ఏ విధంగా లెక్కించబడ్డాయో అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మరో భద్రాద్రిగా, ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయాన్ని తీర్చిదిద్దుతున్న చంద్రబాబు కృషి ,పట్టుదల, కూడా మట్టి రాజుల కృషితో సమానంగా సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని కొనియాడారు. ఒంటిమిట్టలో శ్రీ రాములవారి శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాములవారి కళ్యాణాన్ని జరిపించాలని ప్రభుత్వం అధికారిక ప్రకటన 2014లో చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇదొక అపూర్వ ఘట్టమన్నారు. ఒంటిమిట్ట చెరువులో ఒక ప్రత్యేక ద్వీపకల్పం ఏర్పాటు చేసి 108 అడుగుల ఎత్తున జాంబవంతుల వారి విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవంగా చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారని, సీఎం నిర్ణయం పట్ల ఒంటిమిట్ట ప్రజలు సర్వత్ర సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఒంటిమిట్ట అభివృద్ధి పట్ల సీఎం చంద్రబాబు చూపిస్తున్న ఈ ప్రత్యేక శ్రద్ధ పట్ల ప్రజలు, మండల తెలుగుదేశం పార్టీ తరఫున కొమర వెంకటరసయ్య కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 2 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మండలం కామనూరు గ్రామంలో రెండు రోజులపాటు శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రొద్దుటూరు తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపం అధ్యక్షులు బండారు సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా కామనూరు గ్రామంలో నిర్వహించిన జ్యోతి ఉత్సవాలలో భక్తుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బడిగింజల సాయికృష్ణ బొలిశెట్టి శ్రీనివాసులు ఉమ్మడిశెట్టి సుబ్బన్న పల్లా మల్లికార్జున పల్లా మోహన్ మద్దూరు రాజా, పల్లా నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే ధ్యేయం





**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 2: ప్రభాతవార్త**

విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని గీతాంజలి హై స్కూల్ వ్యవస్థాపకులు సగిలి శివరామిరెడ్డి అన్నారు. బుడ్డాయి దర్గా వద్ద ఉన్న గీతాంజలి హై స్కూల్ 21వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం స్థానిక గోల్డెన్ పార్క్‌లో జరిగిన వార్షికోత్సవ సంబరాల కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో ఎందరో విద్యార్థులు ఉన్నత పౌరులుగా నిలిచి వివిధ ఉద్యోగాల్లో పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాధన డిగ్రీ కళాశాల చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రేయ రెడ్డి అకుంఠిత దీక్షతో పనిచేస్తూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, ఆటలు, క్విజ్ వంటి వివిధ రంగాల్లో కూడా విద్యార్థులలో తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ సందర్భంగా చదువు తోపాటు క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మోమెంటులను, బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రేయ రెడ్డి, తేజేశ్వర్ రెడ్డి,రవీంద్ర విద్యాసంస్థల అధినేత ప్రభాకర్ రెడ్డి, మాంటిసోరి హై స్కూల్ కరస్పాండెంట్ గోపాలకృష్ణ, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరావతి రాజధానిగా

# భారత పార్లమెంటు ఆమోదం



**మైదుకూరు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి రాజధానిగా బేస్తవారం ఏప్రిల్ రెండవ తారీఖున భారత పార్లమెంటు నందు ఆమోదం పొందిన సందర్భంగా మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలు పుతూ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మైదుకూరు నందు హెడ్మాస్టర్ మరియు టీచర్స్ ,పిల్లలతో కలిసి సెలబ్రేట్ చేసుకోవడం జరిగినది.

# మండల సమాఖ్యకు ట్రాక్టర్ మంజూరు



**రాజుపాళెం, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**

రైతు సంఘాల మండల సమాఖ్యకు ట్రాక్టర్ మంజూరు అయినట్లు, ఈ ట్రాక్టర్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం సుజాత తెలిపారు. మండల రైతు సమాఖ్య ద్వారా మండల పరిధిలోని రైతులకు పంట పొలాల సేద్యం, ఇతర అవసరాలకు తక్కువ బాడుగకు వినియోగించుకోవచ్చని ఆమె తెలిపారు. రైతు సంఘాల మండల సమాఖ్య అధ్యక్షురాలు లీలావతి కి ట్రాక్టర్ ను అప్పగించారు. జిల్లాలో మొదటి విడతలో రాజుపాళెం మండలంనకు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ సునీత, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, పిడి రాజ్యలక్ష్మి, డిపిఎం రఘునాథరెడ్డిలు పాల్గొన్నారు.

# కష్టపడిన సొమ్ముతోనే రాజకీయం చేస్తా

- కథనం అసత్యం
- నియమతుల్లా ఒక మైనింగ్ చీటర్
- అనుమతులు లేకుండా అగ్రిమెంట్లు చేసి కోట్ల మోసం
- ఎంపీ నా వెంట వస్తే భూ కబ్జాలు నిరూపిస్తా
- మైనింగ్ మోసంపై బిటెక్ రవి ఘాటు ఆరోపణలు



మీడియాతో మాట్లాడుతున్న బిటెక్ రవి

**పులివెందుల, ఏప్రిల్ 2 , ప్రభాతవార్త :**

పత్రికలో వచ్చిన కథనం పూర్తిగా అవాస్తవమని, ఆ కథనాలకు స్పందించాల్సిన అవసరం లేదని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బిటెక్ రవి పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వేంపల్లి మండలం బక్కన్నగారిపల్లి వద్ద మైనింగ్ విషయంలో యజమానికి సరైన అనుమతులు లేకపోయినా, నియమతుల్లా అనే వ్యక్తి తమ నాయకులు చాగలేరు భాస్కర్ రెడ్డి, వేంపల్లి జయరామి రెడ్డిలతో రూ.90 లక్షల అడ్వాన్స్ తీసుకుని 5050 భాగస్వామ్యంగా మైనింగ్ చేయవచ్చని చెప్పి మోసం చేశాడని ఆరోపించారు. పర్యావరణ అనుమతులు (ఈ. సి) లేకుండానే అగ్రిమెంట్లు చేయించారని తెలిపారు.అదే విధంగా గిడ్డంగివారి పల్లెకు చెందిన భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డిలతో కూడా వేరే అగ్రిమెంట్లు చేసి మోసం చేశారని అన్నారు. ఫిర్యాదుల మేరకు మైనింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించి, ఈసీ అనుమతులు లేవని గుర్తించి పనులను సీజ్ చేశారని వివరించారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, సంబంధిత వ్యక్తి తప్పించుకుంటూ, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని ఆశ్రయించి అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో వైఎస్ భాస్కర్ రెడ్డి, వైఎస్ మధు, వేల్పుల రాము, భయపురెడ్డి కలిసి 60!! వాటాలు తీసుకుని, 40!! నియమతుల్లాకు ఇచ్చి ఎటువంటి పర్యావరణ అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ నిర్వహించా రని విమర్శించారు.

వేల్పుల రాము 5 వేల టన్నుల ఖనిజాన్ని అక్రమంగా తరలించారని, దీనిపై విచారణ కొనసాగుతోందని చెప్పారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దేవిరెడ్డి శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రభుత్వ భూములను ఆక్రమించారని, వైఎస్ మధు తొండూరు మండలంలో సుమారు 200 ఎకరాల భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. పులివెందుల నియోజకవర్గంలో ఎక్కడ అక్రమ మైనింగ్ జరుగుతుందో చూపిస్తానని, ఎంపీ అవినాష్ రెడ్డి తనతో కలిసి దొండ్లవాగు, మల్లెల ప్రాంతాలకు రావాలని సవాల్ విసిరారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారి భూములను తిరిగి ప్రభుత్వానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

తనకు మైనింగ్ తో ఎటువంటి సంబంధం లేదని, కానీ తమ నా యకులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. కష్టపడి సంపాదించిన సొమ్ముతోనే రా జకీయాలు చేస్తున్నానని, అక్రమ సంపాదన అవసరం లేదని స్పష్టం చేశారు. తమ అడ్వాన్స్ డ బ్బులు తిరిగి ఇవ్వకపోతే మైనింగ్ యజమానిపై కేసు నమోదు చేసి, అవసరమయితే కార్యకర్తల ప్రయోజనాల కోసం మళ్లీ పనులు ప్రారంభిస్తామని హెచ్చరించారు.

# అమరావతి చట్టబద్ధత రావడంతో హర్షం



**యర్రగుంట్ల ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ ప్రజా రాజధాని అమరావతికి పార్లమెంటు నందు చట్టబద్ధత రావడంతో మంత్రి లోకేష్ మన రాజధాని మన గౌరవం అంటూ సాయంత్రం 7 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించాలని పిలుపు ఇవ్వడంతో గురువారం యర్రగుంట్ల టిడిపి పార్టీ కార్యాలయం నందు ఎన్డీఏ మండల ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో దీపాలు వెలిగించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా ఉరుసు ఉత్సవాలు



**దువ్వూరు ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మీర్జఖాన్ పల్లె గ్రామం వద్ద వెలసి ఉన్న శ్రీ నెమ్మల్ల దిన్నే హుస్సేన్ వల్లి ఉరుసు ఉత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి. ఈ ఉరుసు ఉత్సవాలలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొని ఫాతిహా గావించారు. దర్గాను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం సమీపంలో ఒంగోలు జాతి గిత్తలకు బండలాగుడు పోటీలు నిర్వహించగా మొదటి స్థానాన్ని దువ్వూరు మండలం గొల్లపల్లెకు చెందిన ఎద్దులు గెలుచుకున్నాయి. అలాగే రెండవ స్థానాన్ని చాగం రెడ్డి భాస్కర్ రెడ్డి మైదుకూరు మండలం పోతిరెడ్డి పల్లెకు చెందిన ఎద్దులు అలాగే మూడవ స్థానాన్ని పెండ్లిమర్రి మండలం బాలాయ పల్లెకు చెందిన ఎద్దులు 4వ స్థానాన్ని, దువ్వూరు మండలం సి.బైనపల్లి కు చెందిన ఎద్దులు, ఐదవ స్థానాన్ని నంద్యాలకు చెందిన అలగనూరు ఎద్దులు గెలుచుకున్నాయి. వీరికి వరుసగా 40 వేలు, 30 వేలు, 20వేలు, 10వేలు, 5 వేలు బహుమతులను అందజేశారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా ఎస్ఐ ధనుంజయుడు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

## సీతా సమేత శ్రీరామ,లక్ష్మణ,

# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట..



**కడప కార్పొరేషన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**

శ్రీ సీతా సమేత రామ,లక్ష్మణ, వీరాంజనేయ స్వామి నూతన దేవస్థానాన్ని గురువారం శాస్త్రోక్తంగా పురోహితులు నగరంలోని 48 వ డివిజన్, బేడ, బుడగ జంగం కాలనీలో ప్రారంభించారు. ప్రధాన అర్చకులు మురళి స్వామి, మరో నలుగురు పౌరోహితులు వేద మంత్రోచ్ఛారణ మధ్య రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రాణ ప్రతిష్ట చేశారు. గురువారం ఉదయం 6 గంటల నుంచి 7.10 నిమిషాల వరకు శ్రీ సీతా సమేత శ్రీరామచంద్ర స్వామి,లక్ష్మణ స్వామి, ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బేడ బుడగ జంగం కుల పెద్దలు ధూపం రాజు,డి శ్రీరాములు,సి. రాముడు, సి.పెంటయ్య, పి.అంజిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఆద్యంతం వైభవంగా నిర్వహించారు. బుడగ జంగం కాలనీ పరిసరాలను సుందరంగా ముస్తాబు చేశారు. కాషాయ జెండాలను కాలనీలో అలంకరించారు. చిన్నారులు మొదలు పెద్దల వరకు ఉత్సాహంగా రామాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలశ ఉద్యాసన, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం, వేద ఆశీర్వచనం కార్యక్రమాలను పురోహితులు నిర్వహించారు. ఉదయం 10.30 నిమిషాలకు శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవ ఘట్టం కన్నుల పండుగ పురోహితులు జరిపించారు. రాములోరి కళ్యాణాన్ని భక్తులు తిలకించి పులకించిపోయారు. ఆలయ పరిసరాలు రామ నామంతో మారుమోగాయి.మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం బేడ బుడగ జంగం కాలనీలో మెరవణి కార్యక్రమం వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం కాలనీకి చెందిన పెద్దలు పీ.శ్రీను, కె.చిన రాముడు, డి.దస్తగిరి, కె.లక్ష్మమయ్య, కె.మాంతయ్య పాల్గొన్నారు.

## ప్రజల అభీష్టమే నెగ్గింది

# ప్రజా రాజధానిగా అమరావతి నిలిచింది

**రాజంపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

రాష్ట్ర రాజధానిగా అమరావతికి పార్లమెంట్ లో చట్టబద్ధత ఏర్పడడంతో ప్రజల అభీష్టం నెగ్గిందని, అదేవిధంగా ప్రజా రాజధానిగా అమరావతి చరిత్రలో నిలిచిపోనుందని తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.ఆంధ్రుల ప్రజా రాజధాని అమరావతి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ అమరావతిని రాష్ట్ర రాజధానిగా అధికారికంగా ప్రకటించడం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని ,ఇదో చారిత్రక అపూర్వ ఘట్టమని కొనియాడారు. ముఖ్యమంత్రి సారథ్యంలో ఆవిర్భవించిన అమరావతికి దేశంలోని అన్ని పార్టీలు పార్లమెంటులో జై కొట్టడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు.గురువారం రాజంపేట పట్టణంలో అమరావతి బిల్లు చట్టబద్ధతపై చమర్తి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ కూటమి నాయకులు సంబరాలు చేసుకున్నారు.చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఆంజనేయస్వామి దేవస్థానం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి 101 టెంకాయలు చమర్తి జగన్ మోహన్ రాజు కొట్టారు.ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం అమరావతి విషయంలో మూడు ముక్కలాట ఆడిందని, ఇకమీదట రాజధాని ఎవరు మార్చే ఆలోచన లేకుండా అడుగు పడిందని, రాజధాని రైతుల త్యాగాలు, లక్షలాదిమంది ప్రజల ఆశలు ఫలించాయన్నారు.



సంబరాల్లో జగన్మోహన్ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పార్టీనాయకులు సంజీవరావు గుగ్గిళ్ళ చంద్రమోళి,తదితరులతో పాటు టీడీపీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధతపై

# మిన్నంటిన టీడీపీ సంబరాలు

**పులివెందుల, ఏప్రిల్ 2 , ప్రభాతవార్త :**

అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటు ఉభయసభలు చట్టబద్ధత కల్పించడంపై పులివెందుల నియోజకవర్గంలో సంబరాలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ అమరావతికి చట్టబద్ధత కల్పించడం ఐదు కోట్ల ఆంధ్రుల ఆశయాల సాధనగా పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా అమరావతి రైతులు చేసిన నిరంతర పోరాటానికి ఇది న్యాయం జరిగినట్లేనని తెలిపారు. పార్లమెంటు ఆమోదంతో రాజధాని అంశంపై ఉన్న అనిశ్చితి తొలగిపోయిందని, ఇక నవ్యాంధ్ర నిర్మాణంలో అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ జోగిరెడ్డి తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు."జై అమరావతి" నినాదాలతో పార్టీ కార్యాలయం మారుమోగింది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాష, గంగాధర్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, లీగల్ సెల్ గజేంద్రనాథ్ రెడ్డి, రహంతుళ్ళ తదితరులు పాల్గొన్నారు.



అమరావతి చట్ట భద్రత పై టీడీపీ శ్రేణుల సంబరాలు

## జాతీయ స్థాయి ప్రేరణ పోటీలకు

# బద్వేల్ విద్యార్థి ఎంపిక

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 2 , ప్రభాతవార్త**

వికసిత్ భారత్ 2047 కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న జాతీయ స్థాయి ప్రేరణ పోటీలకు బద్వేల్‌కు చెందిన విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నగరంలో ఏప్రిల్ 5 నుంచి 11 వరకు ఈ పోటీలు నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా ఎంపికైన 20 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కాగా, వారిలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బద్వేల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి బి. టోనీ వర్ధన్ ఒకరు కావడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటసుబ్బారెడ్డి మరియు ఉపాధ్యాయులు విద్యార్థికి అభినందనలు తెలియజేస్తూ, జాతీయ స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.



# గరుడ వాహనంపై స్వామివారు

**బద్వేలు అర్బన్ ,ఏప్రిల్ 2 , ప్రభాతవార్త :**

బద్వేలు మున్సిపాలిటీ పరిధి చెన్నంపల్లె గ్రామంలో వెలసి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆదిచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో బాగంగా గురువారం దేవాదాయ శాఖ ఈవో రామలింగారెడ్డి , ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పంగా చెన్నక్రిష్ణారెడ్డి, సానపురెడ్డి పార్వతి, పంగా జయమ్మ, ఆనందమ్మ, సుబ్బలక్షుమ్మ, సుధాకర్‌రెడ్డి, సాయి చైతన్య, నాగయ్య ల ఆధ్వర్యంలో ఆలయ పూజారి రమేష్‌శర్మ తెల్లవారుజామునుంచే స్వామివారికి వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలు మున్సిపల్ మాజీ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, సతీమణి మమత కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించి ప్రసాదాలను అందించారు. అనంతరం గరుడ వాహనంపైన స్వామివారు మాడ వీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి అడుగడుగునా భక్తులు బిందెలతో నీరు వారుపోసి కాయకర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటి చైర్మన్ పంగా చెన్నక్రిష్ణారెడ్డి, పలువురు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో వాకమళ్ల శివరామిరెడ్డి, పంగా చెన్న క్రిష్ణారెడ్డి ఆలయ సిబ్బంది రాజు, సాంబయ్య, కొండయ్య, మరియు గ్రామ ప్రజలు, భక్తులు భక్తులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పాలన కూటమితోనే సాధ్యం

**వేంపల్లె:ఏప్రిల్ 02(ప్రభాత వార్త )**

అభివృద్ధి పాలన టిడిపి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నేత, వేంపల్లె మండల ఇంచార్జీ రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వీరన్నగట్టుపల్లి, ఇడుపులపాయ ప్రధాన రహదారి నుండి పంట పొలాలకు వెళ్లేందుకు కొత్త సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రైతు సంక్షేమాభివృద్ధికే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు రోడ్డు ఏర్పాటు ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

